తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం

06 మార్చి 2026

పేజీలు : 8

Follow :


## ఎన్టీపీసీ-రామగుండం-తెలంగాణలో 55వ జాతీయ భద్రతా దినోత్సవం

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఎన్టీపీసీ–రామగుండం–తెలంగాణ 55వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఉద్యోగులు, సహచరులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, కార్మికులు ఉత్సాహం తో జరుపుకున్నారు. కార్యాలయంలో భద్రత.. శ్రేయస్సు పట్ల సంస్థ బలమైన నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత,ఈడీ (హెచ్ఆర్), రామ గుండం, తెలంగాణ జనరల్ మేనేజర్లు,ఎన్టీపీసీ అధికారులు, విభాగాధిపతులు, ఉద్యోగులు, కార్మికులు హాజరయ్యారు. ఏజీఎం (భద్రత) ఆర్అండ్‌టీ స్వాగత ప్రసంగం చేసి స్టేషన్ల భద్రతా పనితీరును హైలైట్ చేశారు. ఎన్టీపీసీ కార్య కలాపాలలో భద్రత ప్రాముఖ్యతను,భద్రతా పద్ధతులు,ప్రవర్తనలో నిరంతర మెరుగుదల అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా, ఆర్ఈడీ చందన్‌కుమార్ సమంత భద్రతా జెండాను ఆవిష్కరించి,సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సంవత్సరం భద్రతా దినోత్సవ ఇతివృత్తమైన 'భద్రతను పెంపొందించ డానికి ప్రజలను నిమగ్నం చేయండి..అవగాహన కల్పించండి.. శక్తివంతం చేయండి" గురించి ప్రస్తావిస్తూ, భద్రతా సంస్కృతిని బలోపేతం చేయడానికి కార్యాలయం లో అసురక్షిత పనిని ఆపడానికి ఉద్యోగులకు చురుకైన భాగస్వామ్యం, అవగాహన మరియు సాధికారత యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. జీరో ఇన్సిడెంట్ లక్ష్యాన్ని సాధించడానికి భద్రతా సందేశం ప్రతి కార్మికుడు..ఉద్యోగికి చేరేలా చూసు కోవాలని ఆయన అన్ని విభాగాధిపతు లను కోరారు. బలమైన భద్రతా సంస్కృతిని కొనసాగించడంలో అంకిత భావంతో కృషి చేసినందుకు అన్ని విభాగాలను ఆయన అభినందించారు. భద్రతా ప్రతిజ్ఞను ఆంగ్లంలో జీఎం (ఓ.అండ్.ఎం) తెలంగాణ, ముకుల్‌రాయ్, హిందీలో జీఎం (ఓఅండ్ఎం) రామగుండం, మనీష్ అగర్వాల్ తెలుగులో (స్థానిక భాష) ఏజీఎం (ఆపరేషన్) తెలంగాణ, కె.లింగయ్య చేశారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగులు,కార్మికులు ఉత్సాహంగా పాల్గొనడం ఎన్టీపీసీ, అండ్ రామగుండం అండ్ తెలంగాణ కార్యాలయంలో అత్యున్నత భద్రత,ఆరోగ్య ప్రమాణాలను నిర్వహించడానికి నిబద్ధతను పునరుద్ఘాటించింది.




## సింగరేణి దళిత డిస్మిస్ కార్మికులకు
# ఉద్యోగాలు ఇవ్వండి
### సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేసిన టీపీ ఆనంద్

**గోదావరిఖని, జనంసాక్షి :**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో పనిచేసి రకరకాల కారణాలతో 100 మస్టర్లు పనిచేయలేని దళిత కార్మికులకు చివరిసారిగా ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.పి.ఆనంద్ వర్ధన్ సింగరేణి, జిల్లా కలెక్టర్, గౌతం పోట్రూను ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.సీ అండ్ ఎండీ, డైరెక్టర్ (పా)లు సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. కొంతమంది దళిత కార్మికులు అనారోగ్యం, వారి కుటుంబ సభ్యుల అనారోగ్య కారణాలతో గైర్హాజర్ అయి డిస్మిస్ అయిన విషయం విధితమే. భారత రాజ్యాంగం ప్రకారం డిస్మిస్ అయిన దళిత కార్మికులకు (వన్ సెట్టింగ్) ఒక్క సిట్టింగ్ ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన కోరారు. సింగరేణిలో డిస్మిస్ అయిన దళిత కార్మికులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని, రాష్ట్ర ఐ.టీ.శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలను కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు. డిస్మిస్ అయిన దళిత కార్మికుల కుటుంబాలు చదువుకోవడానికి ఆర్థికంగా ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుందన్నారు. అలాగే దళిత కార్మికుల కుటుంబాలు దుర్భరమైన జీవితం గడపడం దురదృష్టకరమని ఆయన తెలిపారు. ఏదిఏమైన డిస్మిస్ అయిన దళిత ఉద్యోగులకు ఒక్కసారి ఉద్యోగ అవకాశం కల్పించాలని టీపీ ఆనంద్ వర్ధన్ కోరారు.

## నేటి నుంచి ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక
### నగరపాలక మేయర్ మహంకాళి స్వామి

**గోదావరిఖని, జనంసాక్షి :**
ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. ఈ మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ లక్ష్యంగా ఈ నెల 6 నుండి 15 వరకు నగర పాలక సంస్థ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. మొదటిరోజు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ ఎంఎస్ రాజ్‌ఠాకూర్ విచ్చేస్తున్నారని అన్నారు. కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. డివిజన్ లలో ఈ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి కార్పొరేటర్లు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ఇ గురువీర,ఇఇ పి.వి.రామన్,డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి,అసిస్టెంట్ కమీషనర్ వెంకటేశ్వర్లు, డిఇ షాబాజ్, టిపిఎస్ నవీన్, ఆర్ఓ ఆంజనేయులు, ఎఇ తేజస్విని, మెప్మా టిఎంసి మౌనిక తదితరులు పాల్గొన్నారు.



### వీధి కుక్కల స్వైర విహారం- పశువులకు గాయాలు

**కొనరావుపేట (జనంసాక్షి):**
కొనరావుపేట మండల కేంద్రంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా రాత్రిలో ఇంటిముందు ఉన్న పశువులపై వీధి కుక్కలు గాయపరుస్తు ఉన్నాయి. గ్రామానికి చెందిన కర్రెద్ల రాజేందర్ అనే రైతుకు చెందిన లేగ దూడలను మిగతా 8లో



## ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు
### సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్,మార్చి 05(జనంసాక్షి) :**
ఆసుపత్రిలో మందుల కొరత రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆసుపత్రి ఓపి సేవలను పరిశీలించి డెంటల్ ఓపి కు వస్తున్న కేసులు ,అందిస్తున్న చికిత్స గురించి వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ హెల్త్ చెక్ అప్ షెడ్యూల్ ప్రకారం జరిగేలా చూడాలని, అవసరమైన వ్యాక్సినేషన్ 100% పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రి కి వచ్చిన పేషంట్ లతో మాట్లాడారు. ఎన్.సి.డి విభాగం పరిశీలించి ఎట్టి పరిస్థితుల్లో మందుల కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి ఆర్.ఎం.ఓ, సిబ్బంది, పాల్గొన్నారు.




## పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన
# సద్వినియోగం చేసుకోవాలి
### కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ఐడీఓసీలో పీఎం - సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథం ప్రారంభం

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 05 (జనంసాక్షి);**
పీఎం – సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పీఎం – సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు టీ ఎస్ రెడ్ కో (తెలంగాణ స్టేట్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్)ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమ లో భాగంగా పీఎం – సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతీ విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు. మూడు కిలోవాట్ల సోలార్ పలకలు ఏర్పాటు చేసుకొంటే కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ అందిస్తుందని, దాంతో పాటు ప్రతీ నెలా రూ.2 వేల విద్యుత్ బిల్లు అదా చేయవచ్చని తెలిపారు. పెట్టుబడి ఆరు సంవత్సరాల్లో తిరిగి వస్తుందని అన్నారు. సోలార్ విద్యుత్ పర్యావరణ హితమని తెలిపారు. మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ ఎండీ బిక్షపతి, డీఈ అంజయ్య, డీఓ మునీందర్ రెడ్డి, ఏడీఓ లక్ష్మీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఈనెల 11 నుంచి సెస్ ఉద్యోగుల విధుల బహిష్కరణ



**గంభీరావుపేట మార్చి 05(జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని సెస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు. ఈ నెల 11 ఉదయం 6 గంటల నుంచి 14 ఉదయం 6 గంటల వరకు విధులు సెస్ ఉద్యోగులు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు నోటీసులను గంభీరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గానికి గురువారం అందజేశారు. ప్రతినెలా చెల్లించే ఎన్టీపీను 8 నెలల నుంచి నిలిపివేశారన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు రెగ్యులర్ చేయలేదని తెలిపారు అసిస్టెంట్ హెల్పర్ పేరుకే పెట్టి తక్కువ వేతనాలు ఇవ్వడం సరికాదని తెలిపారు, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈనెల విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ మల్లు గారి పద్మ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, సెస్ సిబ్బంది దేవరాజు, నాగరాజు వెంకటేష్ పాల్గొన్నారు

## రేచపల్లి గ్రామంలో బాలుడు అదృశ్యం



**జనం సాక్షి జగిత్యాల జిల్లా క్రైమ్ మార్చ్ 4** జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన చేన్నోజు రమేష్ యొక్క రెండవ కొడుకు చేన్నోజు పవన్ తేజ,(10) ఉదయం 11:00 గంటలకు హోలి అడుకోవడానికి అని ఇంటి నుండి వెళ్లి ఇప్పటివరకు రాలేదు అని అతని గురించి అతని కుటుంబ సభ్యులు మరియు మా గ్రామస్తులతో కలిసి ఊరు చుట్టు ప్రక్కల తెలిసిన వాళ్ళింట్లో వెతికిన ఆ అబ్బాయి ఆచూకీ లభించలేదు అని ఆ అబ్బాయి ఇంటి నుండి వెళ్లేటప్పుడు పింక్ కలర్ టీ-షర్ట్ ధరించి నీలం రంగు సైకిల్ పట్టుకొని వెళ్ళినాడు అతని ఎత్తు 3.5 ఫీట్లు కలిగి,ఛామన ఛాయ రంగులో కలడు అని తండ్రి రమేష్, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సారంగాపూర్ ఎస్.ఐ.పి .గీత తెలిపినారు.

## రాజుపేట గ్రామంలో బోరు మోటర్ పంప్ సెట్ ప్రారంభం



**గంభీరావుపేట మార్చి 05(జనం సాక్షి):**రాజుపేట గ్రామంలో మంచినీటి సమస్య తీర్చేందుకు ఎంపీటీసీ నిధులతో సింగిల్ ఫేజు బోరు మోటర్ పంప్ సెట్ ను గురువారం రోజున రాజుపేట గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లతో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు ప్రారంభించారు, ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ గ్రామంలోని నీటి ఎద్దడిని తాగునీటి సమస్యను తీర్చాలని సింగల్ ఫేస్ పంప్ సెట్ ను మంజూరు చేయాలని రాజుపేట గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎంపీటీసీ నిధులతో ఈ బోరు మోటర్ పంప్ సెట్ ను మంజూరు చేయడం జరిగిందని పర్ష హన్మాండ్లు తెలిపారు, తాగునీటి సమస్య తీర్చేందుకు మంజూరు చేసి ప్రారంభించిన పర్ష స్నేహలత హన్మాండ్లు కు మహిళలు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకతి శిరీష నరేష్ ఉపసర్పంచ్ బండి రాజశేఖర్ ఏఎంసీ డైరెక్టర్ అల్లే రాజం వార్డు సభ్యులు దిడ్డి నవీన్, అల్లే సత్యం, ముడికే సురేష్ కాంగ్రెస్ నాయకులు దిద్ది నవీన్,అల్లే రాజయ్య,రాజు ,ముడికే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**కథలాపూర్, మార్చి 4(జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవంలో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణం సీతారామ చార్యులు వారిచే పాలెపు పెద్ద నరసయ్య, పాలెపు నరేష్, పాలెపు లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, స్వామివారి కళ్యాణం పూజా అనంతరం, ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.



# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచాలి

### ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ. అశోక్



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 05 (జనంసాక్షి):** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బి. అశోక్ అన్నారు. గురువారం ఆర్జీ-2 ఏరియా సివిక్ జోన్ జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన అప్పులు సౌకర్యాలు కల్పించాలని, అందుకోసం గత పది సంవత్సరాలు గా సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు గత ప్రభుత్వం పెంచలేదన్నారు. ఈ కాంట్రాక్ట్ కార్మికులు జీతాల పెంపుదల కోసం అనేక పోరాటాలు చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంగాని కాంట్రాక్ట్ కార్మికులకు పెంచుతామనే ప్రయత్నం చేయలేదన్నారు. ఐఎఫ్‌టియు అనేక పోరాటాలు వల్ల గత 22 సంవత్సరాల క్రితం రోడ్డు బిల్లింగ్ జీవోలు అమలు చేశారని, కానీ ఆ జీవోలు వేతనాలు ఇప్పుడు జరుగుతున్న ధరలకు ఈ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సరిపోవడం లేదన్నారు. కేసిఆర్ పాలనలో రాష్ట్రంలోనే అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ 11 పిఆర్‌సి లో భాగంగా 30శాతం వేతనాలు పెంచడం జరిగిందని, కానీ మన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచలేదన్నారు. అలాగే 2013 నుండి కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన హైపవర్ కమిటీ వేతనాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటికైనా వేతనాలు పెంచాలని జాతీయ పండుగ సెలవులు, లీవులు సెలవులు, అలవెన్సు, ఈ సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు అమలు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు క్వార్టర్ సౌకర్యం కల్పించాలని కోరారు, ఇతర హక్కులు సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జలపతి నాయక్ డి. వీరస్వామి, డి.పద్మ, కవిత కుమారి, బుజ్జమ్మ, రాజమ్మ, మహేందర్, నర్సింగం, సమ్మయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఉత్తరా నక్షత్ర పడిపూజ మహోత్సవం



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 05 (జనంసాక్షి) :** పట్టణములోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఉత్తరా నక్షత్ర పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి ఫలపంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. బుధవారం రాత్రి ఉత్తరా నక్షత్ర ప్రత్యేక పూజలతోపాలు ఆలయ ప్రధాన గురుస్వామి అద్దంకి సారంగాచారి ఆధ్వర్యంలో 18మెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్‌పాండే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో నాగవెల్లిపట్నం, పుష్పయాగం



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 05 (జనంసాక్షి) :** పట్టణములోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 40వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ఆలయ ఆవరణలో నాగవెల్లి పట్నం, పుష్పయాగం వేదపండితులు గోవర్ధనగిరి జగన్నాథచార్యులు, భానుప్రసాద్ చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆనంతరం భక్తులు స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-2 ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు దంపతులు, డీజీఎం(ఈఅండ్ఎం) వెంకటరాంరెడ్డి దంపతులు, రాధాకృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువు సరైన దారిలో లేదు

### కొత్తపల్లి సుధాకర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 5 (జనం సాక్షి)**తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుకొత్తపల్లి సుధాకర్ మరియు గౌరవ అధ్యక్షులు దుబ్బాక శంకర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ మరియు కొంతమంది పేరెంట్స్ భిక్నూర్ బాలుర గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఇందులో ముఖ్యంగా జిల్లా గౌరవ అధ్యక్షులు దుబ్బాక శంకర్ అధ్యక్షులు కొత్త పల్లి సుధాకర్ స్పోక్స్ పర్సన్ బట్టు నరేష్ మాట్లాడుతూ పాఠశాల లో పరిసరాల శుభ్రత, మరియు నాణ్యమైన విద్యా, పిల్లల యొక్క క్రమ శిక్షణ, పట్ల సరిగ్గా వున్నప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయి కి వెళ్లి పాఠశాల కి అక్కడ ఉన్న సిబ్బందికి మంచి పేరు తీసుకువస్తారని మాట్లాడడం జరిగింది.పిల్లలు యొక్క చదువు సరియైన దారిలో లేదన్నారు.9 తరగతి పిల్లలు 9 వ టేబుల్ చదివే పరిస్థితి లో లేరని టీజీపీఏ జిల్లా టీమ్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. మును ముందు ఇలాంటివి జరగకుండా చూస్తామని ప్రిన్సిపాల్ సిబ్బంది హామీ ఇవ్వడం జరిగింది.

## భారతీయ కిసాన్ సంఘ్ జెండా ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 5 (జనం సాక్షి)**భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా టేక్రియాల్ గ్రామంలో గురువారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి మండల అధ్యక్షుడు కోమిరెడ్డి చిన్న అంజయ్య మాట్లాడుతూ రైతులకు యూరియా ఆన్లైన్ చేయడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఆన్లైన్ తొలగించాలి. అలాగే మక్కలు కొనుగోళ్ల విషయంలో కూడా ఇప్పటివరకు డబ్బులు రాలేవు అలాగే రైతు భరోసా కూడా రాలేదు, వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి వడ్లు కొనుగోలు చేసిన తర్వాత రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. అలాగే గ్రామంలో ఉన్న ఆర్మీ జవాన్లను, ఉత్తమ రైతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమిరెడ్డి చిన్న అంజయ్య, గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి స్వామి, కౌన్సిలర్ లలిత చిట్టిబాబు, సలహాదారులు రమేష్, రాజయ్య, రైతులు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.



# రెండు రోజుల్లో ఇసుక సరఫరా చేయకుంటే ధర్నా చేస్తాం

**సర్పంచుల మాట పట్టించుకోని అధికారులు**

**ఆగిన ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేటు ఇండ్లు**

**అధిక ధరలకు అమ్ముకుంటున్న ఇసుకసూరులు**

**గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్**



**ఎల్లారెడ్డిపేట, మార్చి 05, (జనంసాక్షి) :** రెండు రోజుల్లో ఇసుక సరఫరా చేయకుంటే ధర్నా చేస్తామని సర్పంచుల మాట అధికారులు పట్టించుకోవడం లేదని, ఇసుక సరఫరా ఆగిపోయినందున ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేటు ఇండ్లు కట్టుకునే వారు ఇసుకసూరుల వద్ద నుండి అధిక ధరలకు అమ్ముకుంటున్నారని గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో సుమారు నెల రోజులుగా ఇసుక పర్మిషన్లు లేక, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భవనాలు, ప్రైవేట్ ఇండ్ల నిర్మాణాలు నిలిచిపోయాయని గొల్లపల్లి సర్పంచ్ తెలిపారు. గత నెల రోజులుగా మండలంలో ఇసుక రావడంలేదని ఇసుక లేక ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, కాంట్రాక్టర్లు, ప్రైవేటు ఇండ్ల యజమానులు లబోదిబోమంటున్నారని అన్నారు. గ్రామ సర్పంచ్‌గా తాను పలుమార్లు మండల తహశీల్దార్‌కు విన్నవించిన కూడ స్పందించడం లేదన్నారు. అనేక మంది ఇసుక కోసం డిడిలు తీయగా పెండింగ్‌లో ఉన్నాయని రెండు రోజులలో ఇసుకకు పర్మిషన్ ఇవ్వకపోతే గొల్లపల్లి బస్టాండ్ వద్ద గ్రామస్తులతో, నాయకులతో కలిసి ధర్నా చేస్తామని తెలిపారు. ఇసుకసూరులు గొల్లపల్లికి రెండు వేలకు ఇసుకను గతంలో విక్రయించగా అధికారుల అండదండలతో 3000 నుంచి 4000 రూపాయాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు గ్రామానికి స్కేల్ రూపకంగా ఇసుకను అమ్మేలా చర్యలు తీసుకోవాలని అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తే ధర్నాకు పూనుకుంటామని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

## ఎస్ఐ రాహుల్ రెడ్డి



ఎల్లారెడ్డిపేట, మార్చి 05, (జనంసాక్షి) :ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్ రెడ్డి గురువారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిని హెచ్చరించారు. ఎస్ఐ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆలకుంట రాజు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాకర్ డ్రైవర్ ఆలకుంట రాజును అరెస్టు చేసి సిరిసిల్ల కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచడం జరిగిందన్నారు. రాజుకు సిరిసిల్ల మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాహుల్ రెడ్డి హెచ్చరించారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 5 (జనం సాక్షి)** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఇంతియాజ్ కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవాదళ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని రక్తదాత నర్సయ్య సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నామని,రక్తదాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.రక్తదాత నర్సయ్య, సేవాదళ్ అధ్యక్షులు సాయి కృష్ణ కు అభినందనలు తెలియజేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కమిషన్‌పై వివాదం

**పదేళ్ల లెక్కలు చెప్పాలంటూ రైతుల ఆగ్రహం**

**ముగ్గురు సీఏలను నిలదీసిన రైతులు**



**ఎల్లారెడ్డిపేట, మార్చి 05, (జనంసాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు కమిషన్ డబ్బులపై ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామపంచాయితీలో రైతులు, మహిళా సంఘాల సభ్యుల మధ్య గురువారం తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. గ్రామంలో గత పదేళ్లుగా వరి ధాన్యం కొనుగోలు సమయంలో రైతులు వరి ధాన్యం అమ్మగా కమిషన్ పేరుతో వచ్చిన డబ్బులపై స్పష్టమైన లెక్కలు చెప్పాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై గ్రామపంచాయితీ కార్యాలయంలో సమావేశం నిర్వహించగా, రైతులు మహిళా సంఘాల సిఏలను నిలదీశారు. పదేళ్లుగా రైతుల నుంచి కమిషన్ డబ్బులు ఎంత వచ్చాయని, ఆ డబ్బులు ఎక్కడ వినియోగించారో పూర్తి వివరాలు గ్రామ ప్రజలకు తెలుపాలని రైతులు కోరారు. లెక్కలు చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మహిళా సంఘాల సభ్యులు కూడా తమ వాదనను వినిపించడంతో సమావేశం వేడెక్కింది. కొంతసేపు రైతులు, మహిళా సంఘాల సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఈ వివాదంపై ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని, పదేళ్ల లెక్కలను బహిర్గతం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. గ్రామంలో కమిషన్ డబ్బుల వ్యవహారం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామంలో రైతులకు సంబంధించిన వడ్ల అమ్మకం ద్వారా వచ్చిన కమిషన్ లెక్కల విషయం తేలడం లేదని ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని గ్రామ సర్పంచ్ మేడిశెట్టి పద్మ తెలిపారు.

# కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**హాజరైన ఆర్డీవో వెంకటేశ్వర్లు ఏఎంసీ చైర్మన్ విజయ**



**గంభీరావుపేట మార్చి 5 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం రోజు షాదిఖానలో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ ఆర్డీవో వెంకటేశ్వర్లు ఏఎంసీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి ఎమ్మార్వో మారుతి రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు తల్లిదండ్రులకుఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు మండలంలోని గ్రామాలకు సంబంధించి 46 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, తాసిల్దార్ మారుతి రెడ్డి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, హమీద్ వివిధ గ్రామాల సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు

## ఆమె నేత్రాలను సజీవం....మరో ఇద్దరి అంధులకు చూపు



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 05 (జనంసాక్షి) :** అపారమైన వ్యక్తిగత దుఃఖంలోనూ నేత్రదానం చేసి ఇద్దరి అంధుల్లో జీవితాల్లో వెలుగు నింపిన అమృతమ్మ కుటుంబ సభ్యులు సమాజానికి ఆదర్శంగా నిలిచారని పట్టణ అధ్యక్షులు అనంతరాములు, జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తిలు కొనియాడారు. 8వ కాలనిలో నివసించే తమ్మిశెట్టి అమృతమ్మ (96) గురువారం తెల్లవారుజామున స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూశారు. తల్లిని కోల్పోయిన తీవ్ర విషాదంలోనూ సమాజానికి మేలు చేయాలనే గొప్ప సంకల్పంతో సాధాశయ ఫౌండేషన్ కోశాధికారిగా వారి కుమారుడు చంద్ర ప్రకాష్ ఆదర్శ నిర్ణయం తీసుకున్నారు. మరణానంతరం తన తల్లి నేత్రాలను దానం చేసి మరో ఇద్దరికి చూపు ప్రసాదించేలా ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి ఆధ్వర్యంలో అమృతమ్మ నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు దానం చేశారు. ఐబ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సేకరించిన కార్నియాలను హైదరాబాద్‌కు తరలించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు అనంతరాములు మాట్లాడుతూ... అమృతమ్మ భౌతికంగా దూరమైనప్పటికీ, ఆమె నేత్రాలు మరో ఇద్దరి జీవితాల్లో వెలుగునిస్తూ ఈ ప్రపంచాన్ని చూస్తూనే ఉంటాయని తెలిపారు. నేత్రదానానికి సహకరించిన అమృతమ్మ కుమారులు వెంకటేష్-ధనలక్ష్మి అంజయ్య-స్వరాజ్యలక్ష్మి, చంద్రప్రకాష్-సుభద్ర రమేష్-నాగలక్ష్మి సురేష్, విజయ్ కుమార్-రాణి లను సాధాశయ ఫౌండేషన్ సభ్యులు లింగమూర్తి, లగిశెట్టి చంద్రమౌళి, అనంతరాములు, నూతి సురేష్, రాజా మహేందర్ రెడ్డి, షాపింగ్ కాంప్లెక్స్ కార్యవర్గం బెల్లంకొండ విజేందర్ రెడ్డి కండెం సురేష్, మంద మహేందర్ రెడ్డి, పీ.మధుసూధన్ రావు, బల్లికొండ రవీందర్ 15వ డివిజన్ కార్పొరేటర్ బుర్ర శశికళాముత్యాలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు .అమృతమ్మ కుటుంబాన్ని , సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి తదితరులు అభినందించారు.

## మాదిగలకు ఎంపీ సీట్లు ఇవ్వకుండా మోసం చేసిన ప్రభుత్వం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 5 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను మన రాష్ట్రంలో మాదిగలకు గత రెండు సంవత్సరాల కింద జరిగిన ఎంపీ స్థానాలలో ఒక్కరికి కూడా ఎంపీ సీటు ఇవ్వకుండా మాదిగలను మోసం చేసింది రాజ్యసభలో ఇప్పుడున్న రెండు రాజ్య సభ స్థానాల్లో మాదిగ కులానికి చెందినవారికి రాజ్యసభలో స్థానం కల్పించాలని కామారెడ్డి జిల్లాఓఖీఖూ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోత్తొల్ల యాదగిరి, కొత్తూరు సాయిలు, మహిళా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి, బిబిపేట మాజీ ఎంపీపీ బాలమని, లెగ్గల రాజు, పెద్ద బూరి గంగారం, బట్ట వెంకట్ రాములు, కుంటి లక్ష్మణ్, చింతకుంట సాయి, వరుణ్, చామంతి, రాజు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు,రేణుక, బాణాపురం లావణ్య, పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో లచ్చులు



**ముస్తాబాద్ మార్చి 05( జన సాక్షి)**ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలోఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన సర్పంచ్ చిగురు నరేష్ ఎంపీడీవో లచ్చులు మాట్లాడుతూ ప్రభుత్వము ఇచ్చినటువంటి గడువు లోపు పూర్తి చేయాలి ప్రభుత్వం గూడు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం ఈ అవకాశాన్ని సదినం చేసుకొని పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో , గ్రామ కార్యదర్శి నవ్య ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు ఇంద్రమ్మ ఇల్లు నిర్వాహకలు

## శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలోఆత్మీయ సత్కారం



**సిరిసిల్ల టౌన్ మార్చి 5 (జనం సాక్షి)** శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ దూడం రజని- శ్రీనివాస్ దంపతులను ఆత్మీయంగా సత్కరించారు. గురువారం రోజున ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో 6వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన దూడం రజని శ్రీనివాస్ లను స్థానిక వార్డు ప్రజలు, శివాజీ యువజన సంఘ సభ్యులు ఆత్మీయంగా సత్కరించి వార్డు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ దూడం రజని శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా ముందుండి పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. శివాజీ యువజన సంఘం సభ్యులు బూర భాస్కర్ (బాబి)మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి కౌన్సిలర్ కృషి చేయడాన్ని ప్రశంసించారు. .కౌన్సిలర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ల సంజీవ్, దూడం గోపి బూట్ల మోహన్, వేముల గోపి,ఐరేని ప్రకాష్, శ్రీ గాద మోహన్, ఆడెపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీ సర్పంచ్‌కు ఘన సన్మానం



**మల్లాపూర్, మార్చి 05(జనంసాక్షి):**నూతనముగా ఎన్నిక కాబడిన మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ను మరియు పాలకవర్గం ను కోరుట్ల నియోజకవర్గం బీ.సీ నాయకులు పూదరి నిషాంత్ కార్తికేయ గ్రామ పంచాయతీ లో శాలువా లతో ఘనంగా సన్మానించారు.మల్లాపూర్ పంచాయతీ పార్టీ లకు అతీతం గా అభివృద్ధి లో దూసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గూరుడు శ్రీనివాస్, పాలక వర్గ సభ్యులు కొంపెల్లి రాకేష్,భుక్యా శేఖర్, ఎనుగంటి నరేష్,ఎం.డీ శబ్బీర్ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి,సర్వాయి పాపన్న గౌడ సంఘం అధ్యక్షులు ముద్దం సత్యనారాయణ గౌడ్, గౌడ సొసైటీ సంఘం అధ్యక్షులు ముద్దం శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్లను పరిశీలించిన డీఎస్పీ



**ఇబ్రహీంపట్నం, మార్చ్ 5, ( జనం సాక్షి)** మండలంలోని ఎర్దండి గోదావరి పుష్కర ఘాటును డీఎస్పీ, ఎమ్మార్వో పరిశీలించారు. ఈ సందర్భంగా 2027 లో జరగబోయే పుష్కరాలకు చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి ఎమ్మార్వో ని అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ స్థలానికి ఎన్ని ఎకరాలు కేటాయించినారని డీఎస్పీ అడగగా , వీఐపీ పార్కింగ్ స్థలానికి 7 ఎకరాలు, భక్తుల పార్కింగ్ స్థలానికి దాదాపు 60 – 70 ఎకరాల వరకు రైతుల నుండి భూమిని లీజుకు తీసుకుంటామని ఎమ్మార్వో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్, ఉప సర్పంచ్ తెడ్డు రాజారెడ్డి, గంగా మాత చైర్మన్ రాజ్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది నీరటి రతన్,సేరా గంగాధర్ పాల్గొన్నారు.

## నిరుపేద యువతికి పుస్తె మట్టెలు అందజేత



**మల్లాపూర్ మార్చి05 (జనం సాక్షి):** మండలంలోనిసాతారం గ్రామానికి చెందిన నిరుపేద యువతి, సైదు మేఘన వివాహం సందర్భంగా వారికి పుస్తె మట్టెలు మెట్టుపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్ సిరిపురం మహేష్ సుప్రజ దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో మన నేస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొడ్డు రాజేష్, ఉద్దుల గంగాధర్, బడే రాజశేఖర్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చంద్రప్రకాష్, శేషగిరి సార్ గ్రామస్థులు పాల్గొన్నారు తను గతంలో విద్యబద్దులు చెప్పిన విద్యార్థికి వివాహం అని తెలుసుకొని పుస్తె మట్టెలు అందించిన సిరిపురం మహేష్ సుప్రజా దంపతులను గ్రామస్థులు మరియు బొడ్డు రాజేష్ అభినందించారు

## న్యాయవాదులను అవమానించిన సీఐని సస్పెండ్ చేయాలి

**న్యాయవాదులకు రక్షణ లేదు..సామాన్యుల పరిస్థితి ఏంటీ**

**20 రోజులుగా లాయర్లు నిరసన చేస్తుంటే ఎమ్మెల్యేకు పట్టదా**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండంలో పోలీసు రాజ్యం నడుస్తోంది..న్యాయరక్షన కోసం పనిచేసే న్యాయవాదులకే రక్షణ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటీ..న్యాయవాదులను అవమానపరిచి..బెదిరించిన గోదావరిఖని వన్‌టౌన్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. న్యాయవాదులను అవమాన పరిచిన గోదావరిఖని వన్‌టౌన్ సీఐని సస్పెన్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక న్యాయవాదులు రిలే నిరహారదీక్షలు చేపట్టారు.ఈ దీక్షలకు రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ సంఘీభావం తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయాన్ని కాపాడే న్యాయవాదులకే రక్షణలేదన్నారు.న్యాయవాదులను అవమాన పర్చడం బెదిరించడం,ఇలాంటి సందర్భం పునరావృతం కాకుండా ఉండాలనీ,ఈ సంఘటనలపై పోలీసు యంత్రాగం పాలకులు స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు.గత 20 రోజులుగా న్యాయవాదులు తమకు అవమానం జరిగిందని వెంటనే సీఐని సస్పెన్షన్ చేయాలనీ నిరసన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఏమిపట్టనట్టు వ్యవహరించడం ఎంటని ప్రశ్నించారు.ఎమ్మెల్యే భాద్యత తీసుకుని న్యాయవాదులకు క్షమాపణ చేప్పంచాలని డిమాండ్ చేశారు.న్యాయం చేసే న్యాయవాదులను అవమాకరంగా మాట్లాడిన సీఐ పట్ల రామగుండం పోలీసు కమీషనర్,ఎమ్మెల్యే స్పందించాలని, గోదావరిఖని వన్‌టౌన్ సిఐని సస్పెండ్ చేయాలన్నారు.గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్‌కుమార్,కమిటీ సభ్యులు ముచ్చకుర్తి కుమార్, డి.గోపాల్‌రెడ్డి,పంగా శంకర్,రాగం శ్రీధర్, తబస్సుం,శోభ,పులిపాక రాజకుమార్, గాదె శ్రీలత,సీనియర్,జూనియర్ న్యాయవాదులు గొర్రె రమేష్,బల్మూరి అమరేందర్‌రావు,మేడా చక్రపాణి,గుల్ల రమేష్,పెట్టేం శ్రీనివాస్,సీతాకారి చంద్రశేఖర్,నూతి సురేష్,రామటెంకి శ్రీనివాస్, అసంపల్లి రవీంద్ర,జపతి రాజేశం, గంగాధర్, శ్రీకాంత్, ఎంచర్ల మహేష్, రేష్మ, ప్రసన్న, పుట్ట అంజలి, షమీమ్‌సుల్తానా, రజిత బీఆర్ఎస్ నాయకులు నారా యణదాస్ మారుతి,బుర్ర వెంకటేష్, బానుచందర్, కోడి రామకృష్ణ, కిరణ్‌జీ,న్యాయవాదులు మార్కాపురి తిలక్,గూడెపు వెంకటేష్ ఎస్.రామకృష్ణ,అఖిల్ కుమార్,నిఖిల్ కుమార్ రిలే నిరహార దీక్షలు చేపట్టారు.

## పుష్కర ఘాట్‌ల నిర్మాణానికి..సమగ్ర డీపీఆర్

**నగర మేయర్ మహాంకాళి స్వామి**



**గోదావరిఖని, జనంసాక్షి** :వచ్చే సంవత్సరం జూన్‌లో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకొని ఎం ఎల్‌ఎ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఘాట్‌ల నిర్మాణం, భక్తుల సౌకర్యార్ధం ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు సమగ్ర డిపిఆర్ తయారు చేయనున్నట్టు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి వెల్లడించారు.మునిసిపల్, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు,కార్పొరేటర్లు, కన్సల్టన్సీ సంస్థ ప్రతినిధులతో కలసి ఆయన గోదావరిఖని పుష్కర ఘాట్, మల్కాపూర్ శివారు, సింగరేణి ఇన్ టేక్ వెల్, గోలివాడ, జనగామ తదితర చోట్ల గోదావరినదీ తీరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల సంధర్భంగా పుష్కర స్నానానికి రామగుండంకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిగా విచ్చేసే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఎంఎల్ఎ ఆదేశించారని అన్నారు.ఈ మేరకు డిపిఆర్ తయారు చేయడానికి ఆయా ఇంజనీర్లతో కలిసి గోదావరినదీ తీరప్రాంతాలను సందర్శించడం జరుగుతున్నదని అన్నారు. ఏడాది కన్నా ముందే ప్రతిపాదనలు తయారుచేసి ఎంఎల్ఎ ఆద్వర్యంలో ప్రభుత్వానికి సమర్పించి నిధులు మంజూరు చేయించి పుష్కరాల ప్రారంభానికి ఆరు నెలల ముందే అవసరమైన సౌకర్యాలన్నీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ సూపరింటెశిడింగ్ ఇంజనీర్ గురువీర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, డిఇఇ లు షాభాజ్, జమీల్, చంద్రమౌళి,టిపిఎస్ నవీన్, నీటి పారుదల శాఖ డిఇ శరత్‌బాబు, నాయకులు సింగరేణి శ్రీనివాస్,ఎస్‌కె కన్సల్టెన్సీ ప్రతినిధి రంగారెడ్డి తదితరులు ఉన్నారు. కాగా అంతకు ముందు ఆయన పుష్కర ఘాట్‌ల నిర్మాణంపై ఎస్‌కె కన్సల్టెన్సీ రూపొందించిన మ్యాప్‌ను నగర పాలక సంస్థ కార్యాలయంలో పరిశీలించారు.

## నేడే "నలంద" హై స్కూల్ 22 వ వార్షికోత్సవ వేడుకలు

**ప్రతి ఒక్కరూ హాజరు కావాలని పిలుపు.**

**విద్య సంస్థ యాజమాన్యం ప్రసాద్,సాగర్**




**ఆర్మూర్, మార్చి 5 (జనంసాక్షి):**నలంద హై స్కూల్ 22 వ వార్షికోత్సవ వేడుకలు నేడు నిర్వహించడం జరుగుతుందని పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్ తెలిపారు.పాఠశాలలో సాయంత్రం నాలుగు గంటలకు "నలంద ఉత్సవ్ 22" పేరుతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నలంద విద్యా సంస్థను 2004 లో స్థాపించగా, 22 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామనీ వివరించారు.ఈ విజయ యాత్రలో మద్దతుగా నిలిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, శ్రేయోభి ,లాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.నేడు జరగబోయే నలంద 22 వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ గొనె లహరి- రఘు,ఆర్మూర్ విద్యాశాఖ అధికారి పింజ రాజ గంగారం,కౌన్సిలర్ మెడిదల రవి గౌడ్,9వ వార్డ్ కౌన్సిలర్ పోచం పాడు శ్రీనివాస్,8వ వార్డు కౌన్సిలర్ డిచ్పల్లి శారద దినేష్ లతోపాటు టీవీ ప్రముఖులు జబర్దస్త్ ఫేమ్ సద్దాం హుస్సేన్,పటాస్ భాస్కర్,జబర్దస్త్ పులి,పటాస్ ఫ్రేమ్ యాంకర్ లిఖిత హాజరవుతున్నారని నలంద యాజమాన్యం తెలిపారు. నలందన వార్షికోత్సవానికి అందరూ ఆహ్వానితులేనని, ప్రతి ఒక్కరూ హాజరై వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నలంద ఫ్యామిలీ అందరిని ఆహ్వానించారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపు




స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లు అమలు చేయాలి

ఏసీబీ కేసుతో సంబంధం లేకుండా మెడికల్ బోర్డు నిర్వహించాలి

మారుపేర్ల సమస్య పరిష్కరించాలి..

కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపునిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం గోదావరిఖనిలో జరిగిన ఏఐటియుసి కేంద్ర కమిటీ సమావేశంలో జరిగిన వివరాలను వారు వెల్లడించారు. సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘం ఏఐటియుసితో నవంబర్ 2024, మార్చి 2025లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పలు డిమాండ్లను అంగీకరించి అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. ముఖ్యంగా స్వంత ఇంటి పథకాన్ని, పెర్క్స్ పై ఇన్‌కంటాక్స్ చెల్లింపులపై సర్క్యులర్‌లను జారీ చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని వారు ఆరోపించారు. మెడికల్ బోర్డును ఏసిబి విచారణ పేరుతో నిలిపి వేశారని వారు ఆరోపించారు. అనారోగ్యం వల్ల కార్మికులు చాలా మంది మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు మెడికల్ బోర్డుకు పిలువ కుండా కాలయాపన చేస్తూ కార్మికుల ను యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. మారుపేర్లు విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటులకు ఉద్యోగాలు ఇవ్వకుండా యాజమాన్యం సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల వారికి ఉద్యోగాలు రావడం లేదని వారు ఆరోపించారు. జనరల్ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల నుంచి జీతం రికవరీ చేస్తామని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసిందని, దానిని వెంటనే రద్దు చేసి రికవరీ చేయొద్దని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కొత్త గనులు ఇవ్వకుండా తెలంగాణ లో ఉన్న సింగరేణి సంస్థ ను నిర్వీర్యం చేస్తుందని వారు ఆరోపించారు. వేలం తో సంబంధం లేకుండా తెలంగాణ లో ఉన్న కొత్త గనులు సింగరేణికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణిలో మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్‌మెన్‌ల సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, లేకుంటే సమ్మె కు పిలుపునిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లాగౌడ్, కే.వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు అక్బర్ అలీ, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, నాయకులు బాజీ సైదా, మల్లికార్జున్, రాంగోపాల్, రమేశ్, తిరుపతి, మల్లేష్, జీగురు రవిందర్, ఎం.ఆర్.సి రెడ్డి, రంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వివాహ కానుకగా ఎమ్మెల్యే కేటీఆర్ 50వేల రూపాయల వితరణ



**సిరిసిల్ల టౌన్ మార్చి 5 (జనం సాక్షి)** సిరిసిల్లలోని స్థానిక 12వ వార్డు జ్యోతి నగర్ కు చెందిన భార్గవి వివాహానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 50వేల రూపాయలను కానుకగా పంపించారు. పంపిన వివాహ కానుకను భార్గవికి మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి అందించారు. అందించిన గౌరవ పురపాలక సంఘం అధ్యక్షురాలు శ్రీమతి జిందం కళ చక్రపాణి గారు.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి మేనమామ సంరక్షణలో ఒక అక్క ఒక తమ్ముడితో కలిసి పెరిగిన భార్గవి వివాహం ఈనెల 12వ తేదీన జరగనుందని వారి కుటుంబ పరిస్థితిని శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామారావు దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి నిరుపేద అయిన భార్గవివాహానికి 50 వేల రూపాయల నగదును, కాబోయే వధూవరులకు కొత్త బట్టలను వివాహ కానుకగా పంపించడం జరగగా ఈ రోజు వారి తరఫున బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో భార్గవికి కల్వకుంట్ల తారక రామారావు పంపిన వివాహ కానుకను అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ.. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి నేను ఈనెల 12వ తేదీన నిర్వహించుకొనున్న నా పెళ్లి విషయాన్ని పెద్దలు కేటీఆర్ అన్న దృష్టికి తీసుకు వెళ్ళగానే ఆయన పెద్ద మనసుతో నా పెళ్ళికి 50 వేల రూపాయల నగదును అందించి మాకు మంచి బట్టలు పెట్టి వారి ఆశీర్వచనాలు తెలియజేసి మాకు కొండంత అండగా నిలిచారని, వారు ఇలాగే నాలాంటి ఎంతోమందికి అండగా నిలవాలని కోరుకుంటూ ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని భావోద్వేగంతో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ.. మన శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు అన్న గిఫ్ట్ ఏ స్మైల్ వంటి సామాజిక కార్యక్రమాల ద్వారా ఇలా వివిధ సందర్భాలలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తూ ఎంతోమందికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారు ఈరోజు తల్లిదండ్రులు లేని భార్గవి పెళ్లికి ఒక అన్నలా అండగా నిలవడం పట్ల మేమంతా చాలా గర్వపడుతున్నామని కేటీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు బూర బాలమల్లు, మొగిలి నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు సత్తార్ , ప్రధాన కార్యదర్శి మ్యాన రవి ,12వ వార్డు అధ్యక్షులు విరగొని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పాతూరి రాజిరెడ్డి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ప్రభుదాసు, మాజీ సర్పంచ్ అన్నవేని బాలయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచాలి



**మంథని, (జనంసాక్షి) :** గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు గురువారం ఎంపీడీవో ప్రియాంక, ఎంపీఓ సౌమ్య లకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం మల్టీపర్పస్ వర్కర్ల కింద పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 9,500 వేతనాలు చెల్లిస్తున్నారని ఆ వేతనాలు వారి కుటుంబ పోషణకు సరిపోవడం లేదన్నారు. వారికి నెలకు వేతనాన్ని రూ. 15,000 పెంచి తగిన న్యాయం చేయాల్సిందిగా వారు కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సర్పంచ్ లు రంగు సత్యనారాయణ, బొంగోని సదయ్య, గుమ్మడి శ్రీనివాస్, శీలారపు మల్లయ్య, పోలుదాసరి వనిత సాయి కుమార్, బంగారు కళ్యాణి మహేష్, జంగిలి పోచాలు, పల్లె మాధవి నారాయణ, తదితరులు ఉన్నారు.

# రసాయన శాస్త్ర ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్



**కరీంనగర్ టౌన్ మార్చి 5 ( జనం సాక్షి )** స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల కరీంనగర్ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హైదరాబాదులోని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో పనిచేయటకు క్యాంపస్ డ్రైవ్ టి ఎస్ కే సి సహకారంతో నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ రేల్ల సంజీవ్, టీఎస్ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్, డ్రగ్ డ్రగ్ ఇండస్ట్రీ అధికారులు మన్మధ రెడ్డి, డివిపి రాజ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ ఔషధాల కంపెనీలలో మంచి సదుపాయాలు ఉన్నాయని ఉద్యోగులుగా చేరి పరిశోధనల వైపు ఉన్నత చదువులను చదువుతూ ఉత్తమంగా ఎదుగుదలకు అవకాశాలు ఉంటాయని తెలియజేస్తూ, పాల్గొన్న విద్యార్థులకు రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూలు నిర్వహించి దాదాపుగా 18 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు, కార్యక్రమంలో రసాయన శాస్త్ర ఉపన్యాసకులు పి. రాజేష్, ఏ శంకరయ్య, డాక్టర్ కే సునీత, ఐ గోపి ,ఆఫీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# న్యాయస్థాన భవన సముదాయానికి శంకుస్థాపన

## అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు




**సిరిసిల్ల టౌన్ మార్చి 5 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన న్యాయస్థాన భవన సముదాయానికి భూమి పూజ కార్యక్రమం జరగనుంది. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకోనున్న న్యాయస్థాన భవనానికి ఈ నెల 7 వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ వెల్లడించారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాం, జి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. వీరితోపాటు జస్టిస్ పి.శ్యామ్ కోసి, జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ విజయ సేన్ రెడ్డి, జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ జె.శ్రీనివాస్ రావు, జస్టిస్ నందికొండ నర్సింగరావు తదితరులు హాజరవుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలో అధికార, అనధికార ప్రముఖులు న్యాయవాదులు న్యాయస్థానం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# వేం నరేందర్ రెడ్డి కి అభినందనలు తెలియజేసిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ( జనంసాక్షి) :** తెలంగాణ నుండి రాజ్యసభకు భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వేం నరేందర్ రెడ్డి కి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందనలు తెలియజేశారు. తెలంగాణ స్వరాన్ని, ఆకాంక్షలను, నిబద్ధత సమగ్రతతో ప్రాతినిధ్యం వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని కోరుతూ మంత్రి శ్రీధర్ బాబు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బందనకల్‌లో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

**ముస్తాబాద్ మార్చి 5 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో గ్రామ సర్పంచి చిగురు నరేష్ ఆధ్వర్యంలో అంగన్వాడి బోన నిర్మాణ కి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల అంగన్వాడి విద్యను పిల్లల భవిష్యత్తును బలోపేతం చేస్తుందని ప్రభుత్వం పథకాల ద్వారా ఇలాంటి అభివృద్ధి పనులు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లచ్చులు, అంగన్వాడి సూపర్వైజర్ అరవింద. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆర్కే కళాశాలలో విజయవంతమైన కామారెడ్డి జిల్లా యూత్ పార్లమెంట్

## రాష్ట్ర స్థాయికి 5గురు విద్యార్థుల ఎంపిక






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 5 (జనంసాక్షి)** ఆర్కే డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ సౌత్ క్యాంపస్, తెలంగాణ యూనివర్సిటీ మరియు మేరా యువభారత్ కామారెడ్డి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026 స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మై భారత్. గవర్నమెంట్.ఇన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు నేడు ఆర్కే కళాశాలలో హాజరై ఇవ్వబడిన అంశంపై తమ యొక్క అభిప్రాయాలను మరియు సూచనలను ఉపన్యసించడం జరిగింది వికసిత్ భారత్ 2047 అనేది భారతదేశ అభివృద్ధి చెందినదిగా మరియు ఆర్థికంగా సామాజికంగా సాంకేతికంగా అగ్రగామిగా నిలవాలని లక్ష్యంతో యువతకు అవకాశాలు మరియు మహిళా సాధికారత వ్యవసాయం మొదలగు వాటిపై వాయిస్ ఆఫ్ యూత్ ద్వారా యువతలో దేశభక్తి భావాలను పెంపొందించడానికి భారత ప్రభుత్వం యువత యొక్క అభిప్రాయాలను మరియు సూచనలను తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మదన్మోహన్ గారు ముఖ్య అతిథి గా, డివైఓ శైలి బెల్లాల్, డాక్టర్ అంజయ్య, ఆర్కే సీఈఓ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి గారు, తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రొఫెసర్ అపర్ణ, ఇంటర్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం గారు, డి వై ఎస్ ఓ రంగా వెంకటేశ్వర్ గౌడ్ అతిథులుగా విచ్చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా అతిధులు మాట్లాడుతూ భారతదేశం ఒక సంపన్నమైన ఆధునిక మరియు అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో యువత ఎల్లప్పుడూ ముందుండాలని ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించినటువంటి ఈ కార్యక్రమం ద్వారా భారతదేశంలో యువత యొక్క ఆవిష్కరణను మరియు డిజిటల్ మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ విట్టల్, నవీన్ కుమార్, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి , గంగాధర్, లింగం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమంగా మాట్లాడిన 5గురు విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసారు. వారిలో వరుసగా యాస్మిన్ సుల్తానా, సుదీక్షా రెడ్డి, అంజలి, సుధాంషు, హర్షిని ఉన్నారు. ఎంపికైన వారిని అభినందించారు.

# ప్రజాపాలన!!

**- 99 రోజుల కార్యాచరణ పై కౌన్సిలర్లతోసమావేశం**
**- పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి!!!**
**- మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**



**సుల్తానాబాద్,మార్చి 05(జనంసాక్షి) :**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక,లో భాగంగా పట్టణాలలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తేది. 06.03.26 నుండి 12.03. 26 వరకు పట్టణములో వార్డుల వారిగా పరిసరాల పరిశుభ్రత,పెండింగ్ పనులను, పూర్తి చేయడం, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నీటి ఏద్దడి సమస్యలు పరిష్కరించుట,అమృత్ పైపు లైన్లు త్వరితగతిన పూర్తి చేయుట, చెరువులలో ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించుట ,పబ్లిక్ టాయిలెట్లను శుభ్రపరుచుట,ఇంటి పన్నుల వసూలు, కాలం చెల్లిన వాహనాలను,ఇతర వస్తువులను తొలగించుటకు, సంబంధించిన మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమములపై గురువారం,కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ చైర్ పర్సన్,బిరుదు రాధా కృష్ణ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత తో పాటు ,కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లు, కందునూరి సమత, వేగోళం పద్మ, అమి ర్ శెట్టి శ్రావణి, చింతల రాజు,భాకం సాయికిరణ్,ఉట్ల వర ప్రదీప్,తొర్రికొండ ప్రభాకర్, గరిగే శోభారాణి,మునిసిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ మార్కెట్ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ ప్రకాష్‌రావు

**సుల్తానాబాద్,మార్చి 05(జనంసాక్షి) :**
మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య నూతనంగా ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్ను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ,మార్కెట్ చైర్మన్ ప్రకాష్‌రావు, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత అన్నయ్యగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్,తొర్రికొండ ప్రభాకర్,చింతల రాజు,బాకం సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.





## వేం నరేందర్ రెడ్డి,కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్,మార్చి 05(జనంసాక్షి) :**
కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా తన ఆత్మీయ సోదరులు వేం నరేందర్ రెడ్డి ప్రకటించిన సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి, వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బి-ఫాం ప్రక్రియలో పాల్గొని అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన సహచర శాసనసభ్యులతో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్మెన్లు లోకానికి వెలుగునిచ్చే శ్రామికులు

**- ఏ ఈ ఈ. కిషోర్**



**సుల్తానాబాద్,మార్చి 05(జనంసాక్షి) :**
ప్రపంచానికి వెలుగులు పంచేందుకు నిరంతరం శ్రమించే శ్రామికుడు విద్యుత్ శాఖ లైన్మెన్ లేనని సుల్తానాబాద్ ఎఈ ఈ,కిషోర్ అన్నారు. బుధవారం సుల్తానాబాద్ సెక్షన్ కార్యాలయంలో,లైన్మెన్ దివాస్, సందర్భంగా లైన్మెన్ డే సమావేశంలో లైన్మెన్ మామిడి శంకరయ్యకు ఎస్సీ గంగాధర్ ఆదేశాల మేరకు ఏ ఈ కిషోర్ ప్రశంసాపత్రం అందించి మాట్లాడారు. విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో లైన్మెన్ ల పాత్ర వేల కట్టలేనిదని ఏ ఈ కిషోర్ గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో లైన్మెన్ లతోపాటు ఆర్టీజన్లో స్పాట్ బిల్లర్లు అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత ఎక్స్-రే మిషన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలి సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు



**రామగిరి జనంసాక్షి :**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ లో శుక్రవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత ఎక్స్-రే మిషన్ సదుపాయాన్ని గ్రామస్థులు వినియోగించుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు అన్నారు. వారానికి మించిన దగ్గు, జ్వరం, ఆకలి మందగించి ఉండటం , బరువు తక్కువ అయిన వారు, ఛాతీ లో నొప్పి, దమ్ము ఉన్న వారు, సిగరెట్, మందు తాగే వారు, షుగర్ ఉన్నవారు, 5 సంవత్సరాలు పైబడిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎక్స్-రే తీయించుకోవాలన్న వారు ఆధార్ కార్డు, సెల్ నెంబర్ తీసుకుని శుక్రవారం ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో రావాలని కోరారు.

## గన్నేరువరం నుండి బ్రిడ్జి నిర్మించాలని ఈఈ, డిఈఈ కి కలిసిన గన్నేరువరం గ్రామ పాలకవర్గం



**గన్నేరువరం, మార్చి 05 (జనంసాక్షి):**
గన్నేరువరం గ్రామ సర్పంచ్ రంగనవేణి లచ్చినర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ఈఈ కి మరియు డిఈఈ ని కలిసి మానేరు బ్రిడ్జి గన్నేరువరం ఆది హనుమాన్ గుడి నుండి నిర్మించాలని కోరడం జరిగింది. గన్నేరువరం నుండి బ్రిడ్జి నిర్మాణం జరిగితనే గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలకు అనుకూలంగా ఉంటుందని మరియు మండల అభివృద్ధి జరుగుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నేరువరం గ్రామ వార్డ్ సభ్యులు మచ్చ సాయి కృష్ణ, ఏలేటి శ్రీకాంత్, రంగనివేణి సతీష్, నాయకులు దుర్మట్ల కిట్టు, బొడ్డు శ్రీనివాస్, పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్వైర విహారం

## పశువులకు గాయాలు

బుధవారం రాత్రి భయంకరంగా గాయపరిచాయి గతంలో కూడా గ్రామంలో కుక్కల దాడికి పశువులు మృతి చెందాయి పశువుల దావకానలో డాక్టర్లు సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు

### టీజీఎస్ఆర్టీజీ స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో

# కరీంనగర్ ఆర్.ఏం. కార్యాలయం ఎదుట ధర్నా

**కరీంనగర్ టౌన్ మార్చి 5 (జనంసాక్షి)**

రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపోలలో రొటేషన్ డ్యూటీ చార్టులు వేయాలి.రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపోలలో ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న యూనిఫామ్ మరియు స్టిచ్చింగ్ చార్జీలను ఇవ్వాలి.రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపోలలో కండక్టర్లకు క్యాష్ బ్యాగులు ఇవ్వాలి.అన్ని రకాల నాణ్యమైన విడిభాగాలను చెప్పించాలి. అన్ని బస్సులకు ఎయిర్ హారన్లు బిగించాలి. కార్మికులకు అవసరమైన టూల్స్ ఇప్పించాలి. కార్మికులకు ఇచ్చే టార్గెట్ ఇన్సెంటివ్ ఎత్తివేతను ఉపసంహరించాలి. ఇన్సెంటివ్ పెంచటం ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కండక్టర్, డ్రైవర్ లకు అవకాశం కల్పించాలి.. ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన సిక్ సర్టిఫికెట్లకు, సిక్ లీవులను అనుమ తించాలి. డబుల్ డ్యూటీ చేయాలని కండక్టర్లను, డ్రైవర్లను వేదించరాదు.రీజియన్ వ్యాప్తంగా ఫిబ్రవరి 2026 వరకు ఖాళీగా ఉన్న అన్ని కండక్టర్, డ్రైవర్ పోస్టులను రెగ్యులర్ పద్ధతిలో భర్తీ చేయాలి. 2025 సంవత్సరం గుడ్ అటెండెన్స్ అలవెన్స్ ఇప్పించాలి.ఇంకా పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలు వెంటనే పరిష్కరించాలని కరీంనగర్ రీజినల్ మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.




# ఏషియన్ పెయింట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల సమ్మె , గోదాము ముందు ధర్నా

**○రెండోసారి చర్చలు విఫలం**

**○కొనసాగుతున్న సమ్మె**

**○17 వ రోజు కి చేరిన సమ్మె**



**కరీంనగర్ టౌన్ మార్చి 5(జనంసాక్షి)**

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ.. ఏషియన్ పెయింట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల సమ్మె గోదాము ముందు ధర్నా నిర్వహించారు , లేబర్ కమిషనర్ కార్యాలయం లో రెండవసారి చర్చలు విఫలం కావడంతో కొనసాగుతున్న సమ్మె ఈరోజు 17వ రోజు యాజమాన్యం పోలీసులతో బెదిరింపులు కేసులు నమోదు చేస్తామని బెదిరింపు లకు గురి చేస్తున్నారు కేసులకు బెదిరింపులకు భయపడేది లేదు, ఏషియన్ పెయింట్ గోదాంలో వెంకట్ లాజిస్టిక్ దుబ్బ నాగభూషణం ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల వద్ద 10 సంవత్సరాల నుండి 60 మంది డ్రైవర్స్ తమ సొంత వాహనాలు పెట్టీ సరఫరా పనితో పాటు హమాలి లోడింగ్ అన్లోడింగ్ పనులు చేస్తున్నారని, మరియు ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు ట్రాన్స్పోర్ట్ యజమానులకు 2800/రూపాయలు కమిషన్ రూపంలో దోచుకుంటున్నారు , 60 వాహనాలకు అగ్రిమెంట్ వెంటనే చేయాలని, డ్రైవర్లకు 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, కోరారు, యజమాన్యాల మొండి వైఖరి నశించాలని నినాదించారు. ఏషియన్ పెయింట్ కంపెనీ యజమాన్యం వారం రోజుల నుండి కరీంనగర్ లో ఉంటూ 17 రోజుల నుంచి జరుగుతున్న ఏషియన్ పెయింట్ డ్రైవర్స్ సమ్మె కు పరిష్కారం చుపకపోవడం ,దేనికి సంకేతం తెలిపారు, హమాలి కిలోమీటర్స్, డ్రైవర్లకు బెటా ,అన్ని సౌకర్యాలు అందిస్తున్నారు, కాని ఏషియన్ పెయింట్ గోదాము మేనేజర్ వీరేందర్ రెడ్డి మాకు ఎలాంటి హమాలి చార్జీలు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నాడు, ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీ డ్రైవర్లకు ఎసియన్ పెయింట్స్ కంపెనీ వాళ్ళు కల్పిస్తున్న అనేక సౌకర్యాలు మాకు అందించకుండా తీరని అన్యాయానికి గురి చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు , మా డిమాండ్లను పరిష్కరించే వరకు నిరసనలు, పోరాటాలు చాలా పెద్ద ఎత్తున జరుపుతామని హెచ్చరించారు, సమ్మె యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కామల్ల మహిపాల్ ,కార్యదర్శి కీసర మల్లేశం,కోశాధికారి , వెంకటేశ్ , సహాయ కార్యదర్శి మూగ తిరుపతి, వెంకట్ రెడ్డి , శ్రీనివాస్, నాగరాజు, మహేష్, తిరుపతి, శ్రీకాంత్ ,హరీష్ పరమేశ్వర్ , శేఖర్ , ప్రసాద్ ,మధు ,సాగర్, సంతోష్ ,కుమార్, అనిల్ , రాజశేఖర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**కమ్మర్పల్లి మార్చ్ 04(జనంసాక్షి)**

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో గురువారం రోజున కళ్యాణ లక్ష్మి చెక్కులను గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఏనుగుదుల శైలెందర్,తహసీల్దార్ జి.ప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ శరత్ ఉప సర్పంచ్ తక్కురి శేఖర్ వార్డ్ సభ్యులు షాదుల్లా, అనిల్, అజయ్ మరియు నాయకులు విజయ్, నరేష్,ఆంజనేయులు,రవిరాజ్ గ్రామపంచాయతీ సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# ఘనంగా పాఠశాల వార్షికోత్సవాలు

### 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

### పరీక్ష సామాగ్రి, ఫైల్ పంపిణీ చేసిన సర్పంచ్

**పెద్ద కొడప్గల్ మార్చి 5 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి, వడ్లం గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యం చేసి వీక్షకులకు అలరించారు. విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని వీడి ఉత్తమ ప్రతిభను కనబరచాలని ధైర్యం కల్పించారు. పదవ తరగతి కాగానే చదువు మానేయ వద్దని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని ఉన్నత చదువులు కొనసాగించాలని తెలిపారు. కాటేపల్లి పదవ తరగతి విద్యార్థులకు సర్పంచ్ మహాదేవి శివకుమార్ పటేల్ పరీక్ష సామాగ్రి, ఫైల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్రాజ్, ఉపాధ్యాయులు యాదవ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బైకును ఢీ కొట్టిన కారు

### వ్యక్తికి తీవ్ర గాయాలు



**ముత్తారం మార్చి 05 (జనంసాక్షి)**

ముత్తారం మండలం మైదంబండ గ్రామ శివారులోని పోతారం బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి.పోతారం గ్రామానికి చెందిన బత్తుల సదయ్య అనే వ్యక్తి తన బైక్ తో రోడ్డు దాటుతుండగా గోదావరిఖని నుండి కోటంచ జాతరకు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కారు బైకును ఢీకొట్టడంతో బైక్ పైన ఉన్న సదయ్య రోడ్డుపైన పడిపోయాడు.తీవ్రంగా గాయపడ్డ బాధితుడిని ప్రవేట్ వాహనంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రవేట్ ఆస్పత్రికి తరలించారు.

## 99 రోజుల యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేస్తాం

### మున్సిపల్ పాలకవర్గ ప్రత్యేక సమావేశంలో చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను పకడ్బందీగా మంథని మున్సిపల్ పరిధిలో అమలు చేస్తామని మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు. మార్చి 6 నుంచి మార్చ్ 15 వరకు పారిశుద్యం, పన్నులు, నీటి సరఫరా పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గురువారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అద్యక్షతన మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిల్ సభ్యులు ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మార్చి 6 నుంచి నిర్వహించే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా దోమల నివారణకు ఫాగింగ్ చేయుట, తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన, వాటర్ ట్యాంక్ లు శుభ్రం, , బోర్ల మరమ్మతులు, నీటి యేద్దడి నివారణ చర్యలు చేపట్టడం, అంశములపైన సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమములో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, శ్రీమతి జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోబోటిక్స్ లో క్షత్రియ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ



**ఆర్మూర్, మార్చి 5 (జనంసాక్షి):**

హైదరాబాద్ శిల్పారామంలో సోహం అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన రోబోటిక్స్ ఎగ్జిబిషన్ లో క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రతిభను చాటారు.బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎం.శివం,షేక్ ఉమైర్ లను క్షత్రియ యాజమాన్యం అభినందించింది.ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులకు రోబోటిక్స్,ఎంబెడెడ్ సిస్టమ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు.భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు రూపొందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని విద్యార్థులను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కట్కం శ్రీనివాస్,ఏవో బి.నరేందర్ లు తెలిపారు.